కాళేశ్వరంపై కొనసాగుతున్న కమిషన్ విచారణ

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (నమస్తే తెలంగాణ): కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ సీపీ ఘోష్ కమిషన్ విచారణ కొనసాగుతున్నది. మంగళవారం హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌లో ఆరుగురు రిటైర్డ్ ఇంజినీర్లు విచారణకు హాజరయ్యారు. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణ సంస్థ ఎల్‌అండ్‌టీకి బ్యాంకు గ్యారెంటీని ఉన్నతాధికారుల అనుమతి లేకుండానే ఈఈ విడుదల చేశారని, 2019లోనే బ్యారేజీల్లో సీపేజీలను గుర్తించామంటూ కొందరు ఇంజినీర్లు కమిషన్ ఎదుట తెలిపారు. ఐదుగురు ఇంజినీర్లను కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది. అఫిడవిట్లలో పేర్కొన్న సమాచారం ఆధారంగా జస్టిస్ ఘోష్ పలు ప్రశ్నలను సంధించారు. బ్యాంకు గ్యారెంటీ విషయమై ఈఎన్సీ కార్యాలయ డిప్యూటీ సీఈ మహ్మద్ అజ్మల్‌ను విచారించారు. బరాజ్‌ల డిజైన్లను ఎవరు ఆమోదించారు.. వంటి ప్రశ్నలకు ఈఈ విష్ణుప్రసాద్ నుంచి సమాధానాలు రాబట్టారు. రామగుండం డిప్యూటీ ఎస్ఈ సత్యనారాయణగౌడ్, రిటైర్డ్ ఎస్ఈలు కరుణాకర్, సత్తిరెడ్డి విచారణకు హాజరయ్యారు. ఎస్ఈ ఓంకార్‌సింగ్ హాజరుకాలేదు. బుధవారం గజ్వేల్ ఈఎన్సీ హరీరాం, డైరెక్టరేట్ ఆఫ్ వర్క్స్ అకౌంటెంట్ ఫణిభూషణ్, నీటిపారుదల శాఖ ముఖ్య అకౌంట్స్ అధికారి పద్మావతిని కమిషన్ విచారించనున్నది.

ఎమ్మెల్యే గాంధీపై చర్యలు తథ్యం

- ఆయన అనుచరులపైనా కేసు
- రాష్ట్రంలో మావోయిస్టుల కదలికల్లేవ్
- ఉగ్రవాదుల జాడ కూడా లేదు.. ఉంటే చెప్తాం
- విలేకరుల సమావేశంలో డీజీపీ జితేందర్

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (నమస్తే తెలంగాణ) : ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై చర్యలు తీసుకుంటామని, ఆయన అనుచరులపైనా కేసులు నమోదు చేశామని డీజీపీ జితేందర్ వెల్లడించారు. హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, గాంధీ వివాదంపై స్పందిస్తూ ఇప్పటికే గాంధీ, ఆయన అనుచరులపై కేసులు నమోదు చేసినట్టు వివరించారు. ఛత్తీస్‌గఢ్‌లో కూంబింగ్ జరుగుతున్నందున తెలంగాణలోకి మావోయిస్టులు వస్తే.. తమ భద్రతా దళాల నుంచి ప్రతిఘటన ఎదుర్కోక తప్పదని, అవసరమైతే ఎన్‌కౌంటర్లకూ వెనుకాడబోమని స్పష్టంచేశారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర మినహా తెలంగాణలో మావోయిస్టుల కదలికలు లేవని చెప్పారు. హైదరాబాద్‌లో ఉగ్రవాదుల జాడ లేదని తెలిపారు. ఉగ్ర కదలికలపై నిఘా ఉంచామని, సమాచారం ఉంటే తెలియజేస్తామని చెప్పారు. వినాయక నిమజ్జనాల్లో డీజే సిస్టమ్స్ ఉపయోగించొద్దని, వాటివల్ల ఎన్నో అనర్థాలు ఉన్నాయని సూచించారు. చిన్న చిన్న ఘటనలు మినహా వినాయక చవితి, నిమజ్జనాలు, మిలాద్ ఉన్ నబీ కార్యక్రమాలు ప్రశాంతంగా ముగిశాయని చెప్పారు. మొత్తం 5,879 ప్రాంతాల్లో 1,36,638 విగ్రహాలు నిమజ్జనం చేసినట్టు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 15,400 మంది పోలీసులు, 47 ప్లాటూన్స్‌తో విధులు నిర్వర్తించినట్టు చెప్పారు.

జైనూర్ ఘటన దురదృష్టకరం

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన జైనూర్ ఘటన దురదృష్టకరమని డీజీపీ అన్నారు. వెంటనే పరిస్థితిని అంచనా వేసి, 38 మందిని అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. 720 మంది పోలీసులు, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తో జైనూర్ మొత్తం మోహరించామని వివరించారు. లా అండ్ ఆర్డర్ ఏడీజీ, ఐజీతో భద్రతను పర్యవేక్షించామని తెలిపారు. సివిల్ కేసుల్లో తలదూర్చిన చిక్కడపల్లి ఏసీపీపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ నిందితులకు రెడ్ కార్నర్ నోటీసులు ఇవ్వాలని కోరినట్టు తెలిపారు. దానికి చాలా ప్రాసెస్ ఉంటుందని సీబీఐ, ఇంటర్‌పోల్ సహకారంతో నోటీసులు ఇచ్చే అవకాశం ఉందని చెప్పారు. డప్పు కొట్టకపోతే గ్రామ బహిష్కరణ చేసిన ఘటన తమ దృష్టికి వచ్చిందని, ఆ వెలివేతకు సంబంధించిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో ఏడీజీ మహేశ్ భగవత్, ఐజీలు సత్యనారాయణ, చంద్రశేఖర్‌రెడ్డి, రమేశ్ ఉన్నారు.

ప్రాథమిక బడుల్లో ప్రీప్రైమరీ

- బాలవాటిక పేరుతో తరగతులు
- అధికారులను ఆదేశించిన సీఎం
- ప్రత్యేకంగా పాలసీ రూపకల్పన
- అంగన్‌వాడీల పరిస్థితి ఏంటి?

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వం సర్కారు బడుల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ వంటి పూర్వ ప్రాథమిక విద్యను ప్రారంభించాలనుకుంటున్నది. బాలవాటిక పేరుతో తరగతులను నిర్వహించడానికి విద్యాశాఖ అధికారులు కసరత్తు తీవ్రతరం చేశారు. రాష్ట్రంలో 18,241 ప్రాథమిక బడులున్నాయి. 3,144 ప్రాథమికోన్నత బడులను పీఎస్‌లలో విలీనం చేయనున్నారు.

ఎన్‌రోల్‌మెంట్‌పై ప్రభావం..

ప్రస్తుతం పూర్వప్రాథమిక విద్యాబోధన అంగన్‌వాడీ కేంద్రాల్లో కొనసాగుతున్నది. సర్కారు బడుల్లో ఒకటో తరగతి నుంచి ప్రవేశాలు కల్పిస్తున్నారు. ప్రైవేట్ బడుల్లో నర్సరీ నుంచే విద్యార్థులను చేర్చుకుంటుండంతో వారు అక్కడే కొనసాగుతున్నారు. ప్రభుత్వ బడుల్లోనూ పూర్వ ప్రాథమిక విద్య ప్రారంభించడం ద్వారా నర్సరీ దశలోనే విద్యార్థులు ప్రభుత్వ స్కూళ్ల బాట పట్టే వీలుంటుందన్న ఆలోచనలో కసరత్తు చేస్తున్నది.

అంగన్‌వాడీలుంటాయా..?

రాష్ట్రంలో 149 ఐసీడీఎస్ ప్రాజెక్ట్‌ల పరిధిలో 35,700 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వీటిల్లో 6.67లక్షల మంది మూడేండ్ల నుంచి ఆరేండ్ల మధ్య వయస్కులు నమోదయ్యారు. కేంద్రం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యావిధానం (ఎన్ఈపీ) పూర్వ ప్రాథమిక విద్యను పాఠశాల విద్యలో విలీనం చేయాలని స్పష్టం చేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదిశగా ముందుకెళ్తున్నది. దీంతో అంగన్‌వాడీలు ఉంటాయా..? అన్న చర్చ నడుస్తున్నది. ప్రీ ప్రైమరీ బోధనకు కొత్త టీచర్లను నియమించాలని యోచిస్తుండటంతో అంగన్‌వాడీ టీచర్ల పరిస్థితేమిటన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

- ఇస్రో చైర్మన్‌కు పుస్తక బహూకరణ

రవీంద్రభారతిలో మంగళవారం తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ, రీజియన్ మళయాలీ అసోసియేషన్, హైదరాబాద్ ఫోరమ్ ఫర్ పొలిటికల్ కార్టూనిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్పేస్ టూస్ పేరిట నిర్వహించిన ఎగ్జిబిషన్‌లో నమస్తే తెలంగాణ కార్టూనిస్ట్ మృత్యుంజయ తన కార్టూన్ల పుస్తకాన్ని ఇస్రో చైర్మన్ డాక్టర్ సోమనాథ్,పర్యాటక, సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావుకు అందజేశారు.

అడ్వకేట్ల ఎన్‌రోల్‌మెంట్ తేదీని ఖరారు చేయండి

రాష్ట్ర బార్ కౌన్సిల్‌కు హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (నమస్తే తెలంగాణ): న్యాయశాస్త్రంలో పట్టా పొందిన అభ్యర్థులు ఎన్‌రోల్‌మెంట్ కోసం సమర్పించిన దరఖాస్తులను త్వరగా పరిశీలించాలని హైకోర్టు రాష్ట్ర బార్ కౌన్సిల్‌కు స్పష్టం చేసింది. వారి ఎన్‌రోల్‌మెంట్‌ను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టడంతోపాటు ఎన్‌రోల్‌మెంట్ తేదీని ఖరారు చేయాలని ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా లేఖ ఆధారంగా ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియను నిలిపివేస్తూ గత నెల 5న రాష్ట్ర బార్‌కౌన్సిల్ జారీచేసిన సర్క్యులర్‌కు వ్యతిరేకంగా పిటిషన్ దాఖలవడంతో ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి.

తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరే సముచితం

కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్

హైదరాబాద్, సెప్టెంబర్ 23 (నమస్తే తెలంగాణ): తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరే సరైనదని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు ఒక ప్రాంతానికో, ఒక సామాజిక వర్గానికో చెందినవాడు కాదని, గాంధీజీకి ప్రత్యక్ష శిష్యుడని పేర్కొన్నారు. అసాధారణ వ్యక్తిత్వం గల ఆయన పేరును తొలగించడం సమంజసం కాదని హితవు పలికారు. తెలుగు విశ్వవిద్యాలయం ఏ ఒక్క ప్రాంతానికో పరిమితమైనది కాదని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం ఉభయ తెలుగు రాష్ట్రాలలో మాత్రమే కాక, ఇతర రాష్ట్రాలలోనూ, ఇతర దేశాలలోని తెలుగు వారి విద్యా సాంస్కృతికపరమైన అవసరాలను తీరుస్తున్నదని గుర్తుచేశారు. విశ్వవిద్యాలయం పేరు మార్చితే ఇప్పటి వరకు జారీచేసిన సర్టిఫికెట్ల గతి ఏమిటని ప్రశ్నించారు. అన్ని విషయాలను పరిగణలోకి తీసుకుని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్చే ప్రయత్నాన్ని విరమించుకోవాలని సీఎంను కోరారు.

డీజీపీ ఆఫీస్ ఎదుట న్యాయం చేయాలని వేడుకుంటున్న బాధిత కుటుంబం

న్యాయమా.. నువ్వెక్కడ!

- తమ బిడ్డ హత్యపై నిగ్గు తేల్చాలని బాధితుల డిమాండ్

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (నమస్తే తెలంగాణ): 'అయ్యా నా బిడ్డది రోడ్డు ప్రమాదం కాదు. ముమ్మాటికీ హత్యే. సాక్ష్యాలేవని, రోడ్డు ప్రమాదంగా తేల్చి పోలీసులు కేసు మూసేశారు. మరోసారి విచారణ చేపట్టి న్యాయం చేయండి' అంటూ కరీంనగర్ జిల్లా చొప్పదండికి చెందిన బాధిత కుటుంబం జోరువానలో డీజీపీ కార్యాలయం ముందు ఆర్తనాదాలు చేసింది. చొప్పదండి మున్సిపాలిటీకి చెందిన మందా విను జనవరి 22న అనుమానాస్పదంగా చనిపోయాడు. పాతకక్షల నేపథ్యంలో స్నేహితులే మేడారం జాతరకు తీసుకెళ్లి చంపేశారని తల్లి చెప్తున్నది. స్థానిక పోలీసులు డబ్బు తీసుకొని రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించి కేసు కొట్టివేశారని ఆరోపిస్తున్నారు. ఇదే విషయంపై జూలైలో డీజీపీ ఆఫీసులో మొర పెట్టుకోగా.. డబ్బు తీసుకున్న డీఎస్పీ, ఎస్సైకే మళ్లీ విచారణ బాధ్యతలు అప్పగించారని, దీంతో తమకు న్యాయం జరగలేదని ఆవేదనను వెళ్లగక్కారు. నిందితుల్లో కొందరికి కాంగ్రెస్ నాయకుల అండదండలు ఉండటం వల్లే తమకు అన్యాయం చేస్తున్నారని బోరున విలపిస్తూ చెప్పారు. ఈ కేసును రీఓపెన్ చేయించి, ఇంటెలిజెన్స్ పోలీసులతో విచారణ చేయించాలని డిమాండ్ చేస్తున్నారు. మల్టీజోన్-1 ఐజీ చంద్రశేఖర్‌రెడ్డిని కలిసి తమ గోడు విన్నవించుకున్నారు.

నేడు, రేపు ఓపెన్ పరీక్ష ఫీజు చెల్లించే చాన్స్

హైదరాబాద్, సెప్టెంబర్ 24(నమస్తే తెలంగాణ): ఓపెన్ స్కూల్ సొసైటీ వార్షిక పరీక్షలకు హాజరయ్యేందుకు అధికారులు మరో అవకాశమిచ్చారు. బుధ, గురువారాల్లో తాత్కాల్ కింద ఫీజు చెల్లించేందుకు అవకాశమిచ్చినట్టు డైరెక్టర్ సీవీ శ్రీహరి ప్రకటనలో తెలిపారు. పదోతరగతి వారు రూ.500, ఇంటర్మీడియట్ వారు రూ.వెయ్యి ఆలస్య రుసుముతో ఫీజు చెల్లించవచ్చని పేర్కొన్నారు. అక్టోబర్ 3 నుంచి 9వరకు వార్షిక పరీక్షలను నిర్వహించనుండగా, ఈనెల 30న హాల్‌టికెట్లు విడుదల చేస్తామని తెలిపారు.

ఐసెట్‌లో 90% సీట్లు భర్తీ

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (నమస్తే తెలంగాణ): ఐసెట్ తుది విడత సీట్లను మంగళవారం కేటాయించారు. ఎంబీఏలో 28,345 సీట్లకు 25,747 సీట్లు భర్తీ కాగా, ఎంసీఏలో 6,966 సీట్లకు 6,905 సీట్లు భర్తీ అయ్యాయి. 99 కాలేజీల్లో వందశాతం సీట్లు నిండినట్టు అధికారులు ప్రకటించారు. ఎంబీఏలో మిగిలిన 2,598 సీట్లల్లో 2,529, ఎంసీఏలోనూ 871 సీట్లల్లో 855 ప్రైవేట్ కాలేజీలవే. 27 వరకు ఫీజు చెల్లించి, 28లోపు కాలేజీల్లో రిపోర్ట్ చేయాలని ప్రవేశాల కమిటీ కన్వీనర్ శ్రీదేవసేన వెల్లడించారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on X@SCRailwayIndia
డి.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.
PUB/0943/24

ఇ-టెండరు ప్రకటన నం. 21-2024
తేది: 23-09-2024

దిగువ పనుల కోసం భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న సీనియర్ డివిజనల్ ఇంజినీర్/కోఆర్డినేషన్/గుంతకల్ వారు ఇ-టెండర్లు కోరుతున్నారు. **ముగింపు తేది & సమయం:** 22-10-2024న 15.00 గంటల వరకు

క్ర.సం.1, టెండర్ నెం: Engg-GTL-Co-Ord-1695, **పని వివరణ:** గుంతకల్ డివిజన్: గుంతకల్: పచ్చిక బయళ్ళు/ తోటల పొదలు హెడ్జెస్ నిర్వహణ. ఎండిన/చనిపోయిన మొక్కలు మొదలైన వాటి స్థానంలో పర్యావరణ దినోత్సవం ఉన్నత అధికారిక తనిఖీ వంటి వివిధ సెలవుల్లో తోటల పెంపకంతో సహా 12 నెలల కాల వ్యవధి కోసం ADEN/SW/GTL అధికార పరిధి క్రింద నర్సరీ మొక్కలు, చెట్ల పెంపకం వివిధ ప్రదేశాలలో ఏర్పాటు చేయుట. (SSE/W సౌత్ & SSE/ W/నార్త్/GTL) **ప్రకటిత విలువ:** రూ. 98,01,412.70 **బయానా:** రూ. 1,96,000.00.

క్ర.సం.2, టెండర్ నెం: Engg-GTL-Co-Ord-1696, **పని వివరణ:** గుంతకల్ డివిజన్: SW:I: గుంతకల్: ఒక సంవత్సరం కోసం SSE/W/WW/GTL అధికార పరిధి క్రింద వాటర్ ట్యాంక్ క్లీనింగ్. SW: II: గుంతకల్ సౌత్ కాలనీలో స్టాఫ్ క్వార్టర్స్ శాంతినగర్, పార్టల్ లైన్ మొదలగు వాటి కొరకు ప్రస్తుత వ్యక్తిగత నీటి నిల్వ ట్యాంకుల (PVC)కు మరమ్మతులు.SW:III: గుంతకల్: వి.వి.నగర్‌లో ప్రస్తుతం ఉన్న తుప్పుపట్టిన/శిథిలమైన, అంకితమైన RO నీటి సరఫరా పైప్‌లైన్‌కు మరమ్మతులు. **ప్రకటిత విలువ:** రూ. 2,06,38,605.64 **బయానా:** రూ. 2,53,200.00.

క్ర.సం.3, టెండర్ నెం: Engg-GTL-Co-Ord-1697, **పని వివరణ:** గుంతకల్-(i) శాంతినగర్ వద్ద 2.25 లక్షల లీటర్ల సామర్థ్యం గల ఆర్‌సిసి ట్యాంక్ మరియు (ii) 4 నంబర్లు-క్లబ్, వి.వి.నగర్, DSL షెడ్, ట్విన్ లైన్ వద్ద GRP ట్యాంక్ ఒక్కొక్కటి 1.00 లక్ష లీటర్ సామర్థ్యం (iii) ADEN/SW/GTL సబ్-డివిజన్‌లో రైల్వే హాస్పిటల్ వద్ద 2.00 లక్షల లీటర్ల సామర్థ్యం గల ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్‌లు ఏర్పాటు చేయుట. **ప్రకటిత విలువ:** రూ. 6,41,08,401.92 **బయానా:** రూ. 4,70,600.00.

క్ర.సం.4, టెండర్ నెం: Engg-GTL-నార్త్-1698, **పని వివరణ:** GTL డివిజన్: SW-I: కృష్ణ-స్టేషన్‌లో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులు 2.25 లక్షల లీటర్ల సామర్థ్యం గల ఆర్‌సిసి ట్యాంక్ ఏర్పాటు చేయుట. SW-II: నల్వార్-50,000 లీటర్ల GRP ట్యాంక్ మరియు SW-III: రాయచూర్-స్టేషన్‌లో 2.25 లక్షల లీటర్ల సామర్థ్యం ఆర్‌సిసి ట్యాంక్ మరియు ADEN/RC సబ్ డివిజన్ క్రింద GLR దగ్గర 50,000 లీటర్ల సామర్థ్యం గల GRP ట్యాంక్‌ల యొక్క ఏర్పాటు. **ప్రకటిత విలువ:** రూ. 3,75,02,265.54 **బయానా:** రూ. 3,37,500.00.

క్ర.సం.5, టెండర్ నెం: Engg-GTL-నార్త్-1699, **పని వివరణ:** ADEN/RC అధికార పరిధిలో RC వద్ద స్టేషన్ అప్రోచెస్ 2300 మీ. దగ్గర సరిహద్దు గోడ ప్రతిపాదిత నిర్మాణం. **ప్రకటిత విలువ:** రూ. 2,17,44,293.01, **బయానా:** రూ. 2,58,700.00.

క్ర.సం.6, టెండర్ నెం: Engg-GTL-South-1700, **పని వివరణ:** గుంతకల్ డివిజన్: SW-I: ADEN/HX సబ్ డివిజన్‌లోKNLP-MUM సెక్షన్ మరియు NOSM -PRDT సెక్షన్ వద్ద సర్వీస్ బిల్డింగ్స్ మరియు రిలే రూములకు మరమ్మతులు, SW-II: ADEN/HX సబ్ డివిజన్‌లో HX, KKM, YA & MOO స్టేషన్ల వద్ద స్టాఫ్ క్వార్టర్స్‌కు మరమ్మతులు, SW-III: ADEN/HX సబ్ డివిజన్‌లో SSE/P.WAY/HX &SSE/P/WAY/JMDG స్టోర్ రూములకు మరమ్మతులు, **ప్రకటిత విలువ:** రూ. 2,31,54,536.28.**బయానా:** రూ.2,65,800.00.

క్ర.సం.7, టెండర్ నెం: Engg-GTL-South-1701, **పని వివరణ:** గుంతకల్ డివిజన్: SW-I: ADEN/RU సబ్ డివిజన్‌లో స్టేషన్ మరియు కాలనీకి అప్రోచ్ రోడ్స్‌కు మరమ్మతులు, SW-II: ADEN/RU సబ్ డివిజన్‌లో FOBs & COPs యొక్క రూఫింగ్ మరియు ఫ్లోరింగ్‌కు మరమ్మతులు, SW-III: RU వద్ద SSE/P.WAY & SSE/WORKS యొక్క మెటీరియల్ స్టోర్స్‌కు మరమ్మతులు, **ప్రకటిత విలువ:** రూ.2,89,37,350.07. **బయానా:** రూ.2,94,700.00.

క్ర.సం.8, టెండర్ నెం: Engg-GTL-Coord-1702, **పని వివరణ:** గుంతకల్ డివిజన్: GTL-DRM కార్యాలయంలో రూఫ్ లీకేజిలకు మరమ్మతులు, రూఫ్ రీగ్రాడింగ్, బ్రాంచ్ ఆఫీసర్స్ చాంబర్స్ మరియు అన్ని టాయిలెట్ బ్లాక్‌ల నవీకరణ. **ప్రకటిత విలువ:** రూ.1,18,44,181.81. **బయానా:** రూ.2,09,200.00.

క్ర.సం.9, టెండర్ నెం: Engg-GTL-WEST-1703, **పని వివరణ:** గుంతకల్ డివిజన్: DMM-GY&DMM-PAK సెక్షన్స్:DEN/WEST అధికార పరిధిలో ADEN/ATP & MPL సబ్ డివిజన్స్‌లో సెస్ ఏర్పాటు నిమిత్తం ప్రతిపాదిత సెస్ రిపేర్/వెడల్పుచేయు పని. **ప్రకటిత విలువ:**రూ. 1,91,88,057.6. **బయానా:** రూ. 2,46,000.00.

క్ర.సం.10, టెండర్ నెం: Engg-GTL-WEST-1704, **పని వివరణ:** గుంతకల్ డివిజన్: పాత కమ్యూనిటీ హాల్‌లోకి C&W ఆఫీస్ షిఫ్టింగ్‌కు బదులు కమ్యూనిటీ హాల్ ప్రతిపాదిత నిర్మాణం. **ప్రకటిత విలువ:** రూ. 2,62,24,671.62. **బయానా:** రూ. 2,81,100.00.

క్ర.సం.11, టెండర్ నెం: Engg-GTL-NORTH-1705, **పని వివరణ:** గుంతకల్ డివిజన్: GTL-GY సెక్షన్: తిమ్మనచెర్ల (TIM): డౌన్ కామన్ లూప్ లైన్‌కు షంటింగ్ నెక్. **ప్రకటిత విలువ:** రూ. 39,71,762.64. **బయానా:** రూ. 79,400.00.

ఏదేని సవరణ ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును.

డివిజినల్ రైల్వే మేనేజర్/పనులు/గుంతకల్

టెండర్ నోటీస్
PUB/0944/24

దిగువ టెండర్లు ముగింపు **తేది: 17-10-2024న 15.00** గంటలకు సంబంధించి భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న Sr.DEE/M/HYB వారు ఇ-టెండర్లు కోరుతున్నారు. బిడ్డర్లు తమ ఒరిజినల్/ రివైజ్డ్ బిడ్లను ముగింపు తేది మరియు సమయం వరకు మాత్రమే దాఖలు చేయగలుగుతారు. ఈ టెండరుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు ఏదేని అటువంటి మాన్యువల్ ఆఫర్ స్వీకరించినప్పటికీ తిరస్కరించబడుతుంది.

క్ర.సం.1. పని వివరణ: టెండర్ నెం.25-OEW-24-25-Sr.DEE-M-HYB: హైదరాబాద్ డివిజన్: హైదరాబాద్ డివిజన్‌లో సర్వీస్ బిల్డింగ్స్ వద్ద వివిధ సామర్థ్యాల సోలార్ ప్లాంట్స్ (రూఫ్ టాప్) ఏర్పాటు చేయుట (1237 kWp), **సుమారు వ్యయం:** రూ.8,61,79,615/-, **బయానా:** రూ.5,80,900/- **పూర్తిచేయు కాలం:** 4 నెలలు, **ముగింపు తేది:** 17-10-2024.

క్ర.సం.2. పని వివరణ: టెండర్ నెం.**26-OEW-24-25-Sr.DEE-M-HYB:** హైదరాబాద్ డివిజన్: హైదరాబాద్ డివిజన్‌లో మొత్తం డివిజన్‌లో స్టేషన్లు మరియు ఎలోసి గేట్స్ వద్ద వద్ద వివిధ సామర్థ్యాల సోలార్ ప్లాంట్స్ (రూఫ్‌టాప్) (747 kWp) మరియు 300 Kwp ల్యాండ్ బేస్డ్ సోలార్ ప్లాంట్ ఏర్పాటుచేయుట, **సుమారు వ్యయం:** రూ. 6,85,13,285/-, **బయానా:** రూ.4,92,600/- **పూర్తిచేయు కాలం:** 4 నెలలు, **ముగింపు తేది:** 17-10-2024.

క్ర.సం.3. పని వివరణ: టెండర్ నెం.27-OEW-24-25-Sr.DEE-M-HYB: హైదరాబాద్ డివిజన్: హైదరాబాద్ డివిజన్‌లో నివాస భవనాల వద్ద వద్ద వివిధ సామర్థ్యాల సోలార్ ప్లాంట్స్ (రూఫ్‌టాప్) (758 kWp) ఏర్పాటు చేయుట, **సుమారు వ్యయం:** రూ. 5,09,13,867/-, **బయానా:**రూ.4,04,600/- **పూర్తిచేయు కాలం:** 4 నెలలు, **ముగింపు తేది:** 17-10-2024.

వెబ్‌సైట్ వివరాలు: **www.ireps.gov.in**
టెండరు పూర్తి వివరాలు చూసేందుకు నోటీసు బోర్డు ప్రదేశం: Sr.DEE/M/HYB, హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్-500071 వారి కార్యాలయం.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, హైదరాబాద్
A1213

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

గవర్నర్‌తో మంత్రి సీతక్క భేటీ

- రాష్ట్రపతి వద్ద ములుగు మున్సిపాలిటీ బిల్లు
- ఆమోదం కోసం కృషి చేయాలని కోరిన మంత్రి
- మళ్లీ అసెంబ్లీలో ప్రవేశపెట్టే యోచనలో సర్కారు

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (నమస్తే తెలంగాణ) : ములుగును మున్సిపాలిటీగా మార్చే బిల్లు ఆమోదానికి కృషి చేయాలని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రి సీతక్క కోరారు. ఈ మేరకు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్‌తో కలిసి రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో మంగళవారం భేటీ అయి వినతిపత్రం సమర్పించారు. ములుగును మున్సిపాలిటీగా మారుస్తూ 2022లో బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు పాస్ చేసింది. సాంకేతిక సమస్యలతో అది అమలుకు నోచుకోలేదు. జీహెచ్ఎంసీ చట్ట సవరణల బిల్లులోనే ములుగు మున్సిపాలిటీ అంశాన్ని చేర్చారు. జీహెచ్ఎంసీలో కో ఆప్షన్ సభ్యుల సంఖ్యను 5 నుంచి 9కి, మైనార్టీ కోఆప్షన్ సభ్యుల సంఖ్య 2 నుంచి 5కు పెంచుతూ చట్ట సవరణ చేశారు. అదే బిల్లులో ములుగు మున్సిపాలిటీ అంశం ఉండటంతో బిల్లుకు అప్పటి గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ ఆమోదం తెలపలేదు. ఆ తర్వాత రాష్ట్రపతి కార్యాలయానికి బిల్లు పంపారు. దీంతో అప్పటి నుంచి బిల్లు పెండింగ్‌లోనే ఉన్నది. ఆ బిల్లును ఆమోదించేలా చొరవ చూపాలని గవర్నర్‌కు మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. పెండింగ్ బిల్లును రీకాల్ చేసి ములుగును మున్సిపాలిటీగా మారుస్తూ కొత్త బిల్లును వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టేలా కసరత్తు చేస్తున్నామని మంత్రి చెప్పారు. గిరిజన ప్రాంతాల ప్రత్యేక పాలనాధికారిగా ఆదిలాబాద్‌లో పర్యటించాలని కోరగా గవర్నర్ సానుకూలంగా స్పందించినట్టు మంత్రి తెలిపారు. ములుగులో ఓ గ్రామాన్ని దత్తత తీసుకునే ఆలోచనలో గవర్నర్ ఉన్నారని, గ్రామాల జాబితా పంపామని వివరించారు.

వాయుగుండాలతోనే విపత్తు

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (నమస్తే తెలంగాణ): ఏటూరునాగారంలోని తాడ్వాయి అటవీ ప్రాంతంలో ఇటీవల పర్యావరణ విపత్తు సంభవించి, 50 వేల చెట్లు నేలకొరగడం వెనుక మిస్టరీ వీడుతున్నది. బంగాళాఖాతం, అరేబియా మహాసముద్రాల్లో ఒకేసారి వాయుగుండాలు ఏర్పడి, బలమైన గాలులు వీయడం వల్లే ఈ విపత్తు సంభవించి ఉండవచ్చని వాతావరణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దీనిపై మంగళవారం హైదరాబాద్ అరణ్యభవన్‌లో ప్రధాన అటవీ సంరక్షణాధికారి డోబ్రియాల్ ఆధ్వర్యంలో వర్క్‌షాప్ నిర్వహించారు. తాడ్వాయిలో సంభవించిన నష్టాన్ని ములుగు డీఎఫ్‌వో కిషన్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎన్ఆర్ఎస్‌సీ, ఎన్ఏఆర్ లేబొరేటరీ, పీసీసీఎఫ్, వాతావరణ శాఖల అధికారులు ఉన్నారు.

పిడుగుపాటుకు నలుగురి మృతి

న్యూస్‌నెట్‌వర్క్, సెప్టెంబర్ 24: తెలంగాణ వ్యాప్తంగా మంగళవారం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిశాయి. పలు చోట్ల పిడుగులు పడి నలుగురు మృత్యువాత పడగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఖమ్మంలో వ్యవసాయ పనులు చేస్తున్న సమయంలో పిడుగుపడి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం జగ్గారం శివారు బూరుగుగుంపునకు చెందిన కూలీలు కట్టం నాగశ్రీ (22), సున్నం అనూష (23) మృతిచెందారు. జగ్గారం గ్రామానికి చెందిన మడివి సీతమ్మ, ఊకే రత్తమ్మ, కల్లూరి రాతమ్మ తీవ్రంగా గాయపడ్డారు. వారిని మెరుగైన వైద్యం కోసం ఖమ్మం దవాఖానకు తరలించారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం బత్తులపల్లికి చెందిన దుర్గం లక్ష్మయ్య (65) పిడుగుపాటుకు గురై మృతి చెందాడు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రంగయ్యపల్లిలో పిడుగుపడి ఎర్రబొజ్జు రాధిక ఇల్లు ధ్వంసమైది. సింగూరు ప